# లేచిన వేళ

## బి. వి. రమణరావు

"ఫ్రా ముఖం తగలెయ్యా!" అని వీర్రఘు శ్రుతిలో ఆశీర్వచనం, ఢబ్బు ఢబ్బుమని తీవ్ర స్వరంతో చప్పుడూ వినపడగానే మెలకువొచ్చి అప్రయత్నంగా కిటికీలోంచి బయటికి చూశాను. పక్కింటి గం॥ భా॥ స॥ కామేశమ్మగారు చీపురు కట్టపట్టి విశ్వరూపదర్శన మిచ్చింది. శివ తాండవభంగిమలో గంతులేస్తూ చీపురుతో దూలంలో వున్న పిచికలగూడు పడగొట్టడంలో ఆవిడ నిమగ్నురాలయివుంది. ఇంతకీ ఆవిడంత కఠినచర్య తీసుకోడానికి కారణం ఊహాతీతం కాదు, కర్మాకర్మిగా వచ్చినవారికేమిటంటే ఆవిడ పొద్దున్నే ముఖం కడుక్కోడానికి కూర్చోగానే అనురాగం వల్లనో భయంవల్లనో తెలీదు. ఆవిడ నెత్తిమీద రెట్టవెయ్యడం ఆ పిట్టలకి పరిపాటయి పోయిందట. అంచేత రెట్టించిన పట్టుదలతో ఆ పిట్టలగూడు పడగొట్టి వాటిని మట్టుపెట్టడానికావిడ తలపెట్టిన కట్టుదిట్టపుపని అది.

ఇంతకీ ఈ ఉదయం కళ్లు తెరవగానే దర్శించిన ఈ దృశ్యానికి పాపపరిహారార్థం ప్రాయశ్చిత్తం చేసుకుందామని గదిలో కనుచూపుమేరలో సినీమాతారల ఫోటోలా క్యాలెండర్లు తప్ప దైవప్రార్థనకి పనికొచ్చేవేమీ లేని సందర్భంలో కళ్ళుమూసుకుని మూడుసార్లు గాయత్రి, మరో డజను సార్లు రామనామం జపించేను

లేచినవేళామహాత్మ్యమనండి ఏమనండి ఫలితం ఊరికే పోకుండా కాఫీ గొంతుక దిగకుండానే ఆ తరమొచ్చిపడింది. సకుటుంబ బంధుమిత్రపరివారంగా తిరుపతి వెళ్ళి తిరిగివొస్తున్న మాతోడల్లుడు దార్లో యిక్కడదిగి రెండురోజులుండి మా గృహం పావనం చెయ్యడానికి సంకల్పించేడుట. అసలు ఈ చుట్టాలలో తోడల్లుళ్ళనేవాళ్ళు ఒక ప్రత్యేకమైన తెగ. ఈ తోడల్లుడనేవాణ్ణి టూకీగా నిర్వచించాలంటే "భార్య ద్వారా సంక్రమించిన నరరూప దురదృష్టం, అనడం" సబబు. కారణ మేమిటంటే వీడి అడుగులకి మడుగులొత్తుతూ కులదేవతలాగ కొలవకపోతే, యింటికట్టుకున్న పెళ్ళాం, అటు అత్తమామలూ, వాళ్ళ తాలూకు బంధుకోటి యాగన్నంది ఉరేసుకున్నంత పని చేస్తారు. అంచేత వీడెలాంటి వెధవయినా వీడికి బ్రహ్మాండమైన మర్యాదలు చెయ్యడం తప్పని సరితద్దినం.

అసలే ఉదయంనుంచి ధోరణి అప్రశస్తంలో వుంది. పైగా తలమాసింది. కొత్త యీ పెవడా తీర్చుకోపోతే మరీ చిరాకుగా వుంటుందేమోనని. మంగలిన్ని తీసుకురమ్మని మా నౌకర్ని పంపేను. మావీధి చివర ఒక ముసలాయన పరమపదించిన సందర్భంలో, తనవాద్య సంగీతపాండిత్యానికి గిరాకీ తగిలి దండుగుల వరసగా ఘోరంచేసి మంగలి లేడని మా పేటంతటికి పూర్వమువాసిని ప్రసిద్ధ అయిన సుబ్బయ్యని తీసుకొచ్చేడు మా నౌకరు.

"నువ్వు మొగాళ్ళకికూడా క్షౌరం చేస్తావా?" అని అడిగేను వాడిదగ్గర కేవలం కత్తిమాత్రమే వుంటుందని నా అపనమ్మకం.

"అదేటి బాబూ యీధి చివరనున్న జడ్జీగారికికూడా నేనే చేస్తానండి" అన్నాడు గర్వాతిశయంగా కత్తెరా, దువ్వెనా గుడ్డసొన్నా దగ్గరాలు పొదిలోంచి బయట పెడుతూ.

సావాసించి, తలవాడిచేతులో పెట్టి వారాపత్రిక చదువుతూ కూర్చున్నాను. "పేకమిటీ రిపోర్టు" చదువుతుంటే ప్రవహిస్తున్నట్టుంది వొంటిమీద వెంట్రుకలు నిలువుతుంటే మళ్ళీ చైతన్యం వచ్చింది. వాడికి డబ్బులిచ్చి లోపలికొచ్చేను

"ఎవరూ వాడు"! అంది మా ఆవిడ పరాకు, నన్ను చూసి. మళ్ళీ తేరిపార చూసి "మీరా! హోర్వ హోర్వ! అదేమిటండీ అలా చేయించుకున్నారూ!" అంది నిర్ఘాంతపోతూ ఎందుకో నాకర్థంకాక నెత్తిమీద చెయ్యిపెట్టి చూసుకుంటే టూత్ బ్రష్ మీద చెయ్యిపెట్టినట్టుంది. అనుమానంగా అద్దం దగ్గరికి పరిగెత్తుకెళ్ళి చూసుకున్నాను. అసలు ఆ తల నాదా కాదా అని అనుమానమేసింది. వెంట్రుకల వైశాల్యం, ఘనపరిమాణం పూర్తిగా మార్చేశాడు. వెంట్రుకల సగటు పొడుగు ఒక సెంటీమీటరు.

"పైగా జడ్జీగారికికూడా తనే చేస్తున్నానన్నాడు. రాస్కెల్!" అన్నాను, మా ఆవిడకి పరిస్థితులు విశదీకరిస్తూ.

"జడ్జీగారంటే మున్నగావస్థలో మన ముందరవరస ' కూర్చున్నాయనేనా!" అంది మా ఆవిడ.

అప్పటికిగాని నాకు జ్ఞానోదయం అవ్వలేదు. అసలా జడ్జీగారిది బట్టతల. తల మధ్యభాగం వెలిగించిన ఇత్తడి చిప్పలాగుంది, చుట్టూ మాత్రం కంచెలాగ నూరో నూటపాతికో వెంట్రుకలుంటాయి.

"చాలెండి! అంత ఒళ్ళు తెలీకుండా అలా ఎలా చేయించుకున్నారండీ! రేపు మా అక్కయ్యవాళ్ళుకూడా వొస్తున్నారు" అంది మా ఆవిడ కన్నీళ్ళు పవిట చెంగుతో తుడ్చుకుంటూ.

ఆ పేకమిటీ మెంబర్లు చెయ్యగా మిగిలింది ఈ సుబ్బయ్యగాడు చేశాడు నాణ్ణి మాత్రం లాభమేముంది ఇంతకీ ఇదంతా లేచిన వేళావిశేషం. పైగా అతను వెళ్ళ




## పూవు మీ అదృష్టం చెప్పగలదు

మీ భవిష్యత్తులో ఏమి జరుగబోవునదిన్ని, మీ సరియైన దర్శకత్వం ఉంచిన్నీ మీరు తెలుసుకొనగోరినట్లయితే ఒక పోస్టు కార్డుపైన మీరు యిష్టమున ఒక పుష్పము పేరున్నూ, మీరు వ్రాయు తేది, తేదీ వివరములున్నూ, మీ సరియైన చిరునామాయున్నూ వెంటనే వ్రాసి పంపండి.

ఈ నూతన శాస్త్రములోని రహస్య గణితము మూలముగా మేము గణించి, మీరు కొత్తగా వ్రాసిన తేదీలగాయితు 12మాసములలోను మీయొక్క అదృష్టము, లాభనష్టములు, జీవితమార్గము ఏ వ్యవహారములో మీరు జయముకలుగునో, మీ ఉద్యోగం విషయంలో మంచిచెడ్డలు, మార్పులు, ఆరోగ్యవిషయము, పరదేశగమనము, తీర్థయాత్రలు, వివాహము, స్త్రీసుఖము, సంతానము, నిధినిక్షేపములు, లాటరీ, అకస్మాత్ ద్రవ్యలాభము మొదలగు వానినిగురించి స్పష్టముగా మాసవారీగా వ్రాసి రు. 1-4-0 లకు మాత్రము వి. పి. గా పంపగలము (వి. పి. చార్జీలు ప్రత్యేకం) గుహ్యగ్రహము లేవయినా వున్నయెడల శాంతిచేయు విధానంకూడా తెలుపగలము వివరములు మా పూచీపైన పంపబడును. మేము పంపిన ఫోకట్ మీకు తృప్తిగా నుండనియెడల సొమ్ము వాపసు చేయబడును. ఒకసారి పరీక్షించి చూడుడు మీ అడ్రసు ఇంగ్లీషులో వ్రాయండి.

Pt. DevDutt Shastri, Raj Jyotishi (WP 13) Jullundur City

లోగా అరచటనుమంది దాకా అవి తిరపతి విశేషాలడిగేరు. వాళ్ళందరికీ సమాధానం చెప్పేటప్పటికి తల ప్రాణం తోక్కి వచ్చింది.

* * *

భోజనమయ్యింది. పక్కమీద పడుం హాల్చి కళ్ళుమూసేను. రేడియోలోంచి మహిళా కార్యక్రమం శ్రవణానందంగా వుంది. శ్రీమతి ఇందిరా గాంధీ కాంగ్రెసు అధ్యక్షురాలుగా ఎన్నుకోబడిన సందర్భంలో కొన్ని మాటలు చెప్తూ ఆవిడ మహిళోద్ధరణలో అపూర్వ విజయం సాధించాలని ఆకాంక్షిస్తూ జరిగిన సభలనుగురించి వివరించిన తర్వాత శ్రీమతి (పేరు జ్ఞాపకం లేదు) గారు ఆంధ్రరాష్ట్రమంతటా పర్యటిస్తూ ఉద్ఘాటించిన అంతర్జాతీయ సమస్యలూ, విమర్శలూ, ఆ పైన పొదుపు ఉద్యమం, పిల్లల పెంపకం, అరిటికాయతో అప్పడాలూ, వంకాయితో వడియాలూ, ఆఖరున మంగళం. రేడియో కట్టేసి నా మందం పరిసర ప్రాంతాల్లోకి మా ఆవిడ నిలబడ్డట్టు గాజుల చప్పుడుపట్టి, మల్లెపూల వాసనపట్టి గ్రహించేను. అసలు ఈ సినిమా లొచ్చేక, వంటరిగా భార్యల కళ్ళ ముందర పడట మంటేనే భర్తలకి భయంగా వుంటుంది. వయ్యారంగా నా పక్కమీదకొచ్చి కూర్చునేటప్పటికి ఇంకా ఏం ఉపద్రవం జరుగుతుందోనని కళ్ళు తెరిచేను. మంగళసూత్రాన్ని ధరిస్తూ ఆవి నా మొహంమీదపడి ముంగురులేమీ లేని సందర్భంలో నా ముంగురులను సవరిస్తూ "ఏమిటలా ముభావంగా వున్నారు! ఏదో ఆలోచిస్తున్నట్టున్నారే! నిన్న పేకాటలో ఎంత పోయిందో లెక్క కట్టుకుంటున్నారా!" అంటూ రంగంలోకి దిగింది మా ఆవిడ. ఇది ఏ సినిమాలో డైలాగో దీని తర్వాత వచ్చేఘట్టమేమయి వుంటుందా అని ఆలోచనలో పడ్డాను. ఇంతలో మా ఆవిడే ఉపక్రమించింది.

"రేపు బజారుకెళ్ళి..."

"బజారుకా!"

"రేపు మీరు బజారుకెళ్ళి రావాలండీ!"

"ఏమా!"

"బట్టలు కొనద్దూ..."

"బట్టలా!"

"ఇదేం విడ్డూరమండీ మా అక్కయ్య పిల్లలూ వస్తుంటే వాళ్ళకి బట్టలు పెట్టరూ!"

"బట్టలూ, అంటే! ఆవిడకో చీరకొనరూ!"

"ఏమండీ, చీరకొనడం అంటే కాదు. దాని విడుదల పిల్లలకి ఎలాంటి సూట్లు తీసుకొచ్చినాసరే దానికి మాత్రం కొంచెమైనా సిల్కు చీర తీసుకోండి. మరిచిపోయేరు గనక ఆరుగజాలు కట్టరు. ఏడుగజాలు."

"ఎందుకే ఇప్పుడింత ఖరీదుపెట్టి కొంగు కూరా...బనారసూ..."


"ఆరుగో అలా అంటారనే పదిసార్లు రట్టిస్తున్నారు. పాపం రాకరాక వస్తుంది. మనమంటే దానికెంత అభిమానం! మన దంటాణ్ణి చూడాలని ప్రతివుత్తరంలోనూ రాయనవే. మొన్న నామవ్యాధికి జ్వరమొచ్చిందని తెలిసి..."

"పాపం! బెంగెట్టుకుపోయుంటుంది."

"చాలేండి మీ కళ్ళు వేళాకోళాలే."

"అదికాదు. మన దంటాణ్ణి చూడగానే ఆవి డొలాగా ముగిసిపోతుంది. మళ్ళీ..."

"ఇక్లోజా పేకాటలో డబ్బు తగలేసే లేదుకాని...ఇలాంటి వాటిల్లో ఎక్కడికే



# ★ లేచినవేళ ★

పొదుపూ వస్తుంది మీకు!"

"రోజూ పేకాటలో పోతుందని ఎవరు చెప్పేరు నా రాణీ!"

"క్లబ్బునుంచి తిరిగొచ్చేక మీ మొహమే చెబుతుంది."

"ఎలాగైనా సూక్ష్మగ్రాహివి. నీ దగ్గర సత్యం దాగుతుందా! చూడు...నే నోమూల రోజూ పేకాడి డబ్బు తగలేస్తుంటే కొంత నువ్వయినా పొదుపుగా వుండాలి. మరి నువ్వు కూడా ఇలా దుబారా ఖర్చులు మొదలెడితే మన సంసారం గతేంకాను! ఏమంటావ్."

"ఇంతకీ మీరు కొనితెస్తారా చీరా?"

"లేకపోతే?"

"నా డబ్బుతోనే కొనిపెడతాను."

"శుభం. అలా చెయ్యి."

"అంతేలెండి. మీ కింతకంటే అభిమానం వుంటుందనుకోవడం నాదే తెలివితక్కువ. ఇదే మీ అక్కయ్యయితే..."

"ఓ స్తే?..."

"మధ్య నాకెందుకు. మీ ఇష్టం మీది."

"ఆ పేలికేదో పూర్తిగా పేలు."

"ఇదేమిటండీ. నే నేమన్నాననీ! నా మీదెందుకు విరుచుకుపడతారూ!"

"నువ్వన దలుచుకున్నది పైకంటే నాలిక కోసేసుండేవాణ్ణి."

"నాలికా కోసేస్తారు. పీకా నులిమేస్తారు. బాగుంది వరస. మా అక్కయ్య కో చీర కొనమని ప్రాధేయపడి అడుగుతే ముద్దుగా వున్నాయి మాటలు."

"చీరాలేదు గాడిద గుడ్డూలేదు."

"పోనీండి బాబూ మీకో దణ్ణం. మీ కేమీ కొనావద్దు, పెట్టావద్దు. వచ్చినవాళ్ళని మర్యాదగా వెళ్ళనివ్వండి."

"నా కసలు వాణ్ణి చూస్తేనే కోపు మంట."

"ఎవర్ని చూస్తే!"

"మీ బావగాడు. రాచ్చిప్పలా మొహం వాడూను. పుట్టినతర్వాత ఎప్పుడేనా నవ్వేడా అని. అసలు వాడు మాట్లాడు తుంటేనే మీద గొంగళీపురుగులు పాకు తున్నట్టుంటుంది. కిందటిసారి పండుగల్లో వీడు నాకో ధర్మోపన్యాసం! సిగరెట్లు మానెయ్యాలిట. సినీమాలు చూడకూడదుట. పేకాట మహా పాపంట. వీడిలాగే పెళ్ళాం కొంగట్టుకుని అందరూ తీర్థయాత్రలు చెయ్యాలనిలా గుంది వీడిమతం. షేంఫుల్."

"ఔవ్వ! ఔవ్వ! ఇదేం ఘోరమండీ! మీ నోటి కెంతొస్తే అంతమాట అనేస్తారు కూడాను."

"ఏం. నాకేం భయమా. నా కేమైనా పెట్టి పోషిస్తున్నాడా. ఈ సారి అలాంటి కూతలుకూస్తే తంతాను కూడాను."

"నిజంగా అంత రాద్ధాంతం చెయ్య దలుచుకుంటే వద్దని ఒక్క టెలిగ్రాం యిచ్చెయ్యండి. ఎంత అప్రదిష్ట! ఎంత అప్రదిష్ట!"

"నేను టెలిగ్రాం యివ్వడ మెందుకూ. తన్నులు తప్పే యోగముంటే వాడే రాడు."

* * *

రాత్రిభోజనం నిశ్శబ్దంగా ముగిసింది. మధ్యాహ్నం జరిగిన గందరగోళానికి తెంప తేసుకుని రాజీపడతానని మా ఆవిడ భ్రమ. వక్కపొడి నోట్లోపోసుకుని పత్రిక చేత్తో పట్టుకుని మంచంమీద నడుం వాల్చేను. మంచినీళ్ళ మరచెంబు బల్లమీదుంచి, నిలువుటద్దంముందు నిలబడి పౌడరు మొహానికి పూసుకుని, తన అందానికి తనే మురిసిపోతూ, బారెడు మల్లెపూలదండ మెలికలు చుట్టి తలలో తురుముకుని, ఒక్కసారి నిట్టూర్చి వసారాలో వున్న మడతమంచం తెచ్చుకొచ్చి దంటిపిల్లాడి మంచంపక్కనే వాల్చుకొని "నెల్లాళ్ళయింది గొలుసు తెగిపోయి. కొత్త అతికించి తెచ్చిపెట్టేదిక్కు లేదు" అంటూ అలకపాన్పు నధిష్ఠించింది. సుదతిఆడదానికే అంత పంతముంటే నాకేనా లేనిది. ఏమయినా నేను మెత్తబడ దలుచు కోలేదు.

అసలు ఆలోచిస్తున్నకొద్దీ మానవలోకంలో సుఖాన్నవ్వ మొగాడి ప్రాణాన్ని దుఃఖాన్ని పెట్టడానికే ఈ ఆడది అవతరించిందేమో ననిపిస్తుంది. అందుకు సాయం ఈ పెళ్ళనే సాంఘిక దురాచార మొకటి. దీనితో ప్రతీ మొగాడూ మీసాలు దువ్వుకుంటూ పెళ్ళాడటం. దాని తర్వాత యావజ్జన్మ సంసార కారాగార మనుభవించడం. మొగాడికి ఆడదెంతవసరమో అంతకి రెట్టింపు ఆడదానికి మొగాడవసరం. పోషించడమనే అదనపు బాధ్యత మొగాడిది కనక. ఇంక జనాభా లెఖ్కచూసినా పురుషులే తక్కువ. అన్ని విధాలుగానూ ఎంతో గిరాకీగా వుండవల్సిన మొగాడు తీరి కూర్చుని కొరివితో తల గోక్కున్నట్టు, అనాదిగా యీ ఆడదాన్ని నెత్తికెక్కించుకున్నాడు. ఇప్పుడు ఈ ఆడదే ఏకు మేకై కూర్చుంది. రోడ్డుమీద ఆడది కనబడితే ఒళ్ళంతా కళ్ళు చేసుకుని ఎగాదిగా చూడని మొగాడు లేడు. ఆడదాని బొమ్మ కనబడితే జాగ్రత్తగా తీసుకెళ్ళి ఇంట్లో గోడకి తగిలించని వాడు కనబడడు. అసలు అక్షరాభ్యాస మయిన మర్నాడే లవ్ లెటర్లు రాయడం ప్రారంభించడం, పుస్తకం పట్టిన మూడో రోజున ప్రేమగీతాలు రాయడం పరిపాటయిపోయింది. ఆడదాని అందాన్ని పొగడని కవిగాని, రచించని చిత్రకారుడుగాని, చెక్కని శిల్పిగాని, గానంచెయ్యని గాయకుడుగాని మచ్చుకు కనబడడు. ఈ అనర్థానికి కారణం ఈ కళాకారులందరూ మొగాళ్ళవడంవల్లనే అనుకుంటాను. నిశితంగా పరిశీలిస్తే ప్రకృతిలో పురుషునకున్న అందం స్త్రీకి లేదు. మానవుడన్నమాటేమిటి ఈ సత్యం జంతువుల్లో కూడా కనబడుతుంది. మొగసింహాన్ని ఆడసింహాన్నికాని, అంబోతుని ఆవునికాని, మొగనెమల్ని ఆడనెమల్ని కాని, కోడిపుంజుని కోడిపెట్టనికాని చూస్తే వేరే ప్రత్యక్ష నిదర్శన మక్కర్లేదు. పురుషుని శరీరంలోవున్న సొగసూ, శక్తి, గాంభీర్యం స్త్రీ కెక్కడుంది. ఆడదానికి అందమేమైనా వుంటే అది పురుషుడు కొంత తెచ్చిపెట్టిందీ, కొంత తన కామ చక్షువులతో చూసి వ్యాఖ్యానం చేసింది. అష్టవంకర్లుగానూ వున్న ఆడదాని శరీరాన్ని

(41-వ పేజీ చూడండి)



# ★ లేచిన వేళ ★

(22 వ పేజీ తరువాయి)

సొంపులూ, సొంపులూ యింపులూ అంటూ సమురించేడు. అలం కారాలతోటి ఆభరణాల తో వీలయినంత శరీరభాగాన్ని కప్పేడు. ఇది చాలక ముక్కుకీ చెవులకీ చిల్లులుకూడా పొడిచి బంగారం తొడిగేడు. రంగు రంగుల గుడ్డలు తీసుగొచ్చి గరగలాంటి ఆడదానికి చుట్టబెట్టేడు. వింత సువాసనలతో ఎంతో చక్కగా పూసిన పువ్వులు తీసుగొచ్చి మెతగకంపు కొట్టే ఆడదాని తల్లో తురిమేడు. ఈ ప్రేమయుగంలో మొగాడికళ్ళు కామంతో పూర్తిగా కప్పబడిపోయాయి. బీడీకట్టల ఎడ్వర్ టైజ్ మెంట్ మొదలు మోటారుకారు ఎడ్వర్ టైజ్ మెంటు వరకూ ఆడదాని బొమ్మే! ఆడది అందమైన దని మొగాడు పొరబాటు పడటంకంటే విషాదకరమైన విషయమేమిటంటే అది నిజమేనని ఆడది నమ్మటం! చూస్తుండగా బేపె మల్లెపువ్వులు తలలో దూర్చుకుంది. పైగా నెక్లెస్ రిపేరు చేయించలేదని నేరం. పట్టు చీరకొవాలిట వాళ్ళక్కకి! బెంగుళూరుసిల్కు - అందులోనూ అరుగజాలుచాలదు ఏడు గజాలు!

నాన్ సెన్స్!

* * *

"గుడ్ మార్నింగ్ బ్రదర్" అన్న మేలు కొలుపూ, మృగువుగా నడ్డిమీదో చరుపూ తోటి మెళుకు వొచ్చింది. ఎదురుగా మధు కనబడ్డాడు.

"థేంక్స్" అన్నాను.

"దేనికిరోయ్!"

"పొద్దున్నే నీమొహం చూపెట్టినందుకు"

"అవునుకాని నీకీ శిరచ్ఛేదం ఎవడు చేశాడురా! అసలు ఈతలా ఈదుప్పటీ ముసుగూ పరాకుగా చూసి మీ మేనత్తేమో అనుకుని నాలిక కరుచుకుని బయిటకి పోయాను: కొంపదీసి ఈడిలాగా మా శివ్య వర్గంలో కాని చేరిపోతున్నావా!"

"మా బంట్రోతుగాడు చేసిన పనేరా యిది"

"డామిట్. బంట్రోతుచేత చేయించు కోవడమేమిట్రా! ఓ అర్ధరూపాయి పారేసి మంకలిచేత చేయించుకోవాలి కాని!"

"అబ్బ! విన్నటి విషయాలన్నీ కెలికి నన్ను బాధపెట్టకు."

"ఆల్ రైట్. ఇంతకీ నీ దుఃఖాన్ని పంచుకోడానికివ్వాళ ఓపికగాని తీరుబడికాని నాకులేదు. ఇవ్వాళ మా అమ్మాయి బారసాల"

"జ్ఞాపకముంది" అన్నాను మంచంమీంచి లేస్తూ.

"పనుటుంబంగా..."

"అంతదృష్టంలేదు బ్రదర్" అన్నాను టూత్ బ్రష్ వగైరా లందుకొని వరండా లోకి వస్తూ.

మా ఆవిడప్పుడే ప్రవేశించింది. మధు ప్రార్థేయ పూర్వకంగా ఆహ్వానించేడు. వాళ్ళక్కయ్య బావా వగైరాలు ఒంటి గంట రైల్లో దిగుతున్నారనీ, వాళ్ళ ఆగమనానికి కావల్సిన ఏర్పాట్లన్నీ చెయ్యాలి కనక తను రాలేననీ, బహుశా నేరావచ్చునని చెప్పి లోపలికెళ్ళింది.

"మొన్న పొద్దున్న కూడా వస్తామని మాటిచ్చేరు కాదుం."

"నిన్న పొద్దున్నే వచ్చింది దురావర్త."

"వాళ్ళందరూ వొచ్చేక కలసిరండి"

"మా ఆవిడతో చెప్పు"

"ఏమిటసలు వాతావరణ మింత పొడిగా వుంది!"

"ఎలా గ్రహించేవు?"

"మీ ఆవిడ కళ్ళెర్రగా వున్నాయిలే పైగా ధోరణికూడా చాలా ....." ఇంతలోనే మా ఆవిడ తెచ్చిన కాఫీ అందుకుని "ఏ వమ్మోయ్...రానంటే నేనూరుకోను. మీ అక్కయ్యా బావా వస్తున్నారంటే నాకు మరింత సంతోషంగా వుంది. వాళ్ళం దర్నీ వెంటబెట్టుకుని భోజనానికి తీసుకు రండి. ఎంతాలస్యమైనా పర్వా లేదు." అన్నాడు మధు.

"అలా నిర్బంధం చెయ్యకం డన్నయ్యగారూ. మరోసారి వస్తాం. వాళ్ళు తిరపతినుంచి వస్తున్నారు. ఆదరా బాదరాగా బయల్దేరి మళ్ళీ మీయింటికి భోజనానికి రావడమంటే ......... మీకు తెలీనిదేముందీ, లేకపోతే మీయింటికి రావడానికి మొహమాటమంటూ రా!... మీకు ఉత్సాహ భంగం కాకుండా ...... ఆయనలాగా వొస్తారు." అంటూ జడివాన లాగ ఒకవిసురు విసిరి లోపలికెళ్ళింది.

ఒక నిమిషం తర్వాత మధూ అనినేను పిలిచేవరకూవాడు "తెప్పరిల్ల లేదు. ఒక్క గుక్క కాఫీతాగి మైగాడ్! ఏదో పెద్ద తుఫానే లేవదీసినట్టున్నావు! ఇంతకీ యిప్పుడొచ్చిన ఉపద్రవమేమిటి!" అన్నాడు మధు. "అంతా లేచిన వేళా విశేషం బ్రదర్" అంటూ విన్నటి నావిషాద గాధ టూకీగా, వీలయినంత గొంతు స్థాయి తగ్గించి, కొంత సాంకేతిక భాషలోనూ, కొంత అభినయంతోటి చెప్పేను.

"పేకాట సిగరెట్లూ మానెయ్యమని బోధించే టంతటితోడల్లుడేవుంటే నేను వాడికి బ్రహ్మరథం పట్టివుండే వాణ్ణి. అలాంటిది వాణ్ణి వెధవా బోడీ అని పైగా తంతానంటావా!"

"అదే పొరపాటయి పోయిందిరా.. ఏదో ఆవేశంలో అనేశాను."

"సాక్షాత్తూ మీ ఆవిడతో బుట్టువుకదా! ఓ పట్టుచీర కొనమని ఆవిడ అడుగుతే ఇంత రాద్ధాంతం చేస్తావా! అంత పట్టుచీర కొనడం యిష్టంలేదనుకో అప్పట్లో 'ఊఁ..' అని తర్వాత తొంభయి రకాలుగా ప్లేటు మార్చెయ్యొచ్చుగా."


"అది రైటే అనుకో."


## నారసింహ లేహ్యము

బంగారుతో చేరినది. మేహము, విక్లాక, నిస్సత్తువ వగైరా హరించి బలము రక్తవృద్ధి కల్గించును 20 తు డబ్బీ రు. 1-4-0 పోస్టేజిరు 1-1-0

పి. వి. ఏ అండ్ కంపెనీ ఆయుర్వేద సమాజం, పెరిదేపి (PO) నెల్లూరుజిల్లా,






ఒక పెప్సను చప్పరించి, అందలి కమనకర దర్యను జరిపే ఆవిరులను ఆస్వాదించండి. అవి నొప్పినిపోగొట్టి, గొంతునొప్పిని, రొమ్ము పడిశెమును, దగ్గు లేక జలుబును కలిగించే క్రిములను చంపును పెప్స తక్షణశమనమును, శీఘ్ర నివారణను గలిగించును.



పెప్స-పెటిలో హానికర ఓషధులు లేవు. పిల్లలకు సురక్షితంగా ఇవ్వవచ్చును.

రొమ్ము పడిశెములు, గొంతు నొప్పి, పడిశెము, అధిక కఫము జలుబులు, దగ్గులను త్వరితంగా నివారించును

మందుల వ్యాపారులందరివద్ద అమ్మబడుచున్నవి

ఏ ఇ వుల్ ఫోర్డ్ (ఇండియా) ప్రైవేట్ లి.

FPY 54 TEL

సోల్ ఏజెంట్లు: దాదా & కంపెనీ., 86, నైనప్పనాయక్ వీధి, మద్రాసు-8

# ★ లేచిన వేళ ★

"ఒరేయి మనకి శుచిగా, రుచిగా వంట చేసి పెడుతూ, ఇల్లూ పిల్లల్నీ చక్కబెట్టుకుంటూ, తిరుగుబాటు చెయ్యకుండా, కలకాలం తిండీ బట్టాతో తృప్తిపడుతూ చాకిరీ చెయ్యడానికి భార్యకంటె కాని ఎవరు దొరుకుతుందిరా ఈ ప్రజాస్వామిక యుగంలో. పాపం! ఆ యిల్లాలు నన్ని మాటలన్నావు...."

"బ్రదర్. అవును. ఇప్పటికే పశ్చాత్తాపాగ్నితో దగ్ధమయిపోతున్న నా హృదయం మీద నీమాటలతో పెట్రోలుపోస్తున్నావు."

"పోనీ నిన్నరాత్రి మీ ఆవిడ రెండు కళ్ళూ పట్టుకోలేకపోయావురా"

"రాత్రి మూడ్ రాలేదురా"

"చూడు. లోపల పత్రాజేడు మున్నట్టున్నాడు. ఇదే సమయం. కొస్పేవు పద్రాణ్ణెత్తుకునో ఉయ్యాల ఊపుతూనో ఉండి, దాసీది లేకుండా చూసి మీ ఆవిడ దగ్గరకి రాగానే "అన్యథాశరణం నాస్తి...త్వమేవశరణం మమ. పాహిమాం పాహిమాం" అంటూ కలిమని ఒకసాష్టాంగ ప్రణామం కొట్టెయ్యి. మరుక్షణంలో నే నువ్వు సింహాసనం మీదుంటావు. మీ ఆవిడ నీకాళ్ళ దగ్గరుంటుంది."

"శ్రీకృష్ణు డంతటివాడికి తప్పలేదు. సరే నువ్వోళ్ళగానే కార్యక్రమాని కుపక్రమిస్తా."

"అవశ్యం! ఇదిగో యిప్పుడే పోతున్నాను. శ్రీమేత భార్యా కరుణాకటాక్ష సిద్ధిరస్తు."

"ధన్యోస్మి."

నేను యింట్లో అడుగుపెట్టేలోగా మళ్ళీ బయటనుంచి మధు కేక వినపడింది. నాపేర వచ్చిన టెలిగ్రాం సంతకంపెట్టి తీసుకుని నాకందించేడు. కారణాంతరాలవల్ల నిన్న రాత్రి రైలులో నే మీతోడల్లుడు సకుటుంబంగా యింటికి వెళ్ళిపోయాడుట. ఇక్కడ దిగనందుకు మన్నించమనీ వార్త. మధూకి అందించేను.

"నిన్న ఆవిణ్ణి నువ్వుపెట్టినక్షోభ, నిన్న రాత్రి ఆవిడ అనుభవించిన మనోవ్యధ, ఈ రోజు ఈ టెలిగ్రాంవల్ల కల్గిననిరుత్సాహం వల్ల ఆవిడ మనస్సు..."

"నీ ఏడుపు ఉపన్యాసం ఆపరా. అసలే నాతల తిరిగిపోతుంది."

"ఏతోడల్లుడు నీయింటికొస్తే అవమానిద్దామనుకున్నావో ఆ తోడల్లుడు నీయింటికి రాకుండానే నీమీద పగసాధించేడు. అనుభవించు."

"నోరుమూస్తావా తన్నమంటావా?"

"సరే. నేచెప్పినట్టు చెయ్యి. ఈ టెలిగ్రాం మాట మరిచిపోయి ఇందాకా నే చెప్పినట్టు సంధిప్రయత్నం చెయ్యి. అరగంటలో సిటీ సిల్కుపేలస్ వాణ్ణి బెంగుళూరు సిల్కు చీరలూ వగైరాలు తీసుకుని యిక్కడికి రమ్మంటాను. బేరాలాడుతూ కాలక్షేపం చెయ్యి. సరిగ్గా అదేసమయానికి మాయింటి పక్కనేవున్న స్టేట్ బ్యాంక్ లో ప్యూన్ని బతిమాలి వాడి చేతికిచ్చి యీ టెలిగ్రాం పంపిస్తాను. వాడికీ ఖాకీయూనిఫారం వుంటుంది. ఒకవేళ మీ ఆవిడచూసినా అనుమాన పడదు."

"అంతటి మహాపాతకానికి నా అంతరాత్మ ఒప్పుకోదురా."

"చచ్చినట్టు ఒప్పుకుంటుంది. నేను చెప్పేదని చెప్పు. చూడు. ఆ నెక్లెస్ యిలా పడేయ్. చంపకమల్ షాపులో చెప్పి అతిగించి ఓగంటలో నీకు పంపించేటట్టు చేస్తాను."

"థేంక్స్.. అన్నట్టు, అన్యథా శరణం నాస్తి...తర్వాత?"

"త్వమేవ శరణంమమ...తరవాత టూ టైమ్సు పాహిమాం."

"నోరుతిరగటం లేదురా"

"నీవే తల్లివి తండ్రివి, నీవే గురుడవు దైవము...పద్యమొచ్చునా?"

"ఆహా."

"సరే అదే కానియ్యి. అంత ఘాటుగా లేకపోయినా పనిజరుగుతుంది. ఆఁ...మరిచిపోయేను. సిటీసిల్కుపేలస్ వాడి దగ్గర మీ ఆవిడకో మంచి బెంగుళూరు సిల్కు చీరొకటికొను."

"అదెందుకురా?"

"ఆ టెలిగ్రాం వినగానే మీ ఆవిడ మూర్ఛపోతుందికదా. తర్వాతావిడ పరితాపం ఉపశమించాలంటే..."

"ఆమాత్రం జుర్మానాయైనా నాకు పడాలంటావ్!"

"చచ్చినట్టు"

"సరే కానియ్యి. ఇంతకీ యిదంతా నిన్నటి దుర్దిన శేషమనుకుంటాను. ఒరేయి! ఈ కార్యకలాపమంతా ఒకగంటలో అయిపోవాలి. లేకపోతే మాఆవిడ వంటకి ఉపక్రమిస్తుంది."

"రైటో."

తు. చ. తప్పకుండా అక్షరాలా మావా డుపదేశించిన తారకమంత్రం కార్యరూపంలో పెట్టేను. మాచంటాడూ, థర్మో ఫ్లాస్కు, రబ్బరుగుడ్డా, పాలబుట్టాతో సహా రిక్షాయెక్కి మధుయింటికి బయలుదేరి వెడుతూవుంటే ఆ బెంగుళూరు సిల్కు చీర ధగధగ మెరిసిపోతుంటే నాకళ్ళు చీకట్లు కమ్మేయి. ★


సుఖజీవిత సేవ




భారత "సిద్ధ వైద్య మహిమ" మన తెలిసి సిద్ధుల సాటిలేని కీర్తికి ఒక తార్కాణము.

"మేల్ మాయిల్ మందు"

ప్రపంచములో ప్రఖ్యాతి గాంచిన మేహ, మస్తూరోగనివారిణి భయంకరమైన మేహ వ్యాధివల్ల కష్టపడువారలకు పునర్జన్మమిచ్చు అద్భుత సంజీవి మేహరోగ నివారణ మాత్ర, లేహ్యము.

డా॥ కే. టి. కృష్ణమూర్తి ఆచారి & సన్సు,

5/22, మేల్ మాయిల్. (P. O.) (N. A. Dt.) S. India.




★ ఇండియా క్యానింగ్ ఇండస్ట్రీస్ లిమిటెడ్, విజయవాడ-2